# FORMATIVE ASSESSMENT - I

**● CCE MODEL ●**

**సిలబస్** 1. మాతృభావన. 2. అమరావతి 3. జానపదుని జాబు 4. వెన్నెల

**తెలుగు** **తరగతి - 10**

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

| పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | రాతపని | రాతపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|
| 10 | 10 | 10 | 20 | 50 |

**I. 1. క్రింది పద్యాన్ని చదివి ప్రతిపదార్థం రాయండి.** **1 × 4 = 4 మా**

అనలజ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారులై దాయ భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె? వి
త్తనమే నిల్చునె? ము న్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన? మో
జననీ! హైందవ భూమి నీ వగిది దుశ్చారిత్రముల్ సాగునే!

**2. క్రింది పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × ½ = 2 మా**

"ధరణికోటలో గొప్ప బౌద్ధ విశ్వవిద్యాలయం ఉండేది. దీనికి ధాన్యకటక విద్యాలయం, శ్రీపర్వత విద్యాపీఠం అనే పేర్లు కూడా ఉండేవి. అనేక దేశాల విద్యార్థులు ఇక్కడికి వచ్చి విద్యార్జన చేసేవారు. ఈ విశ్వవిద్యాలయంలో 7700 మంది బౌద్ధభిక్షువులుండేవారట. ఈ విశ్వవిద్యాలయములో ధర్మశాస్త్రము, రాజనీతి, సాహిత్యము, వైద్యము, రస, రసాయన, వృక్ష లోహశాస్త్రములు బోధనాంశములుగా ఉండేవి. నందికొండలో 1500 గదులు గల ఆరామాలలో ఎక్కువభాగం వివిధ శాస్త్రగ్రంథాలతో నిండివుండేవి అని, ఆచార్య బుద్ధఘోషుడు, ఆర్యదేవుడు, ధర్మకీర్తి మొదలైన తత్వవేత్తలు ఇక్కడ బోధనలు చేసేవారని, క్రీ॥ శ॥ 640లో ఈ ప్రాంతాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ తన రచనలలో తెలియజేశాడు.

ప్రశ్నలు :

1. ధాన్యకటక విద్యాలయానికి మరో పేరేమిటి ?
2. ధరణికోటలోని విశ్వవిద్యాలయానికి విద్యార్థులు ఎక్కడినుండి వచ్చేవారు ?
3. ఈ విశ్వవిద్యాలయంలో ఎంతమంది బౌద్ధ భిక్షువులు ఉండేవారు ?
4. ఆరామం అంటే ఏమిటి ?

**II. అ) క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **2 × 2 = 4 మా**

3. "కాలం చాలా విలువైంది." ఎందుకు?
4. విద్యాప్రదాత ఆచార్య నాగార్జునుని గురించి రాయండి.

**ఆ) క్రింది ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం రాయండి.** **1 × 5 = 5 మా**

5. హిరణ్యకశిపుడు చూసిన 'వెన్నెల' పాఠం సారాంశాన్ని తెల్పండి.



SRPUBLICATIONS